

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 256 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 12, ఆగస్టు 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# దగా పడుతున్న దేశం






దేశం అప్పుల పాలైంది. పాలకులు ధనికులయ్యారు.
పరాయి దేశాల ముందు పరువు తీసుకుంటున్నారు.
ప్రాణాంతక విధ్వంసాల పేరుకు నిర్వచనం నేటి రాజకీయాలు.
ఎన్నికల నియమాలని అధోగతి పాలు చేస్తున్నారు.
ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల దోస్తు రాజకీయాలు చేస్తున్నారు.
మతం పేరును రాజకీయంగా మారుస్తూ దేవుళ్లను అవమానపరుస్తున్నారు.
దేశంలో ఆర్థిక దోపిడీకి హద్దులు లేకుండా పోతుంది.
మనుషులను నరమాంస భక్షకులుగా తయారుచేస్తున్నారు.
రాజకీయ ఎత్తుగడలతో రాజ్యాంగ విలువలకు విలువ లేకుండా చేస్తున్నారు.
దేశపు విలువల పేర్ల మీద దివాలా తీయిస్తున్నారు.
డాక్టర్ బరిగెల శివ.




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

జాతీయత పేరు మీద దేశంలో దౌర్జన్యాలు సృష్టిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా దుయ్యపట్టారు.ప్రస్తుత దేశ రాజకీయాల్లో వయస్సు పైబడిన నాయకులు దేశ పాలనలో దేశ పాలకులలో కీలక పదవుల్లో కొనసాగుతూ భారతదేశాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు.రాజకీయాలు వేరు,మతాలు వేరైనప్పటికిని మతం పేరును రాజకీయంగా మార్చే తీవ్రమైన కుట్రలు పన్నుతున్నారన్నారు.దేశం నలువైపులా పిక్కటిల్లె ఆర్తనాదాలు పెరిగిపోతున్నప్పటికిని వాటన్నిటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం మొద్దు నిధురలో పాలన కొనసాగిస్తుందన్నారు.11 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను


- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





## గర్భిణిని మోసుకెళ్లిన భర్త

### మార్గమధ్యంలోనే ప్రసవం

**సంగారెడ్డి,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**
సంగారెడ్డి జిల్లా నాగలగిద్ద మండలం మున్యా నాయక్ తండాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తండాకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గర్భిణి ఆసుపత్రికి నడుచుకుంటూ వెళుతూ.. మార్గమధ్యలో ప్రసవించింది. మున్యా తండాకు చెందిన కౌశిబాయి అనే మహిళ పురిటి నొప్పలతో ఇబ్బంది పడింది. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. తండా వరకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలోనే అంబులెన్స్‌ను నిలిపేశారు. ఆ పరిస్థితుల్లో ఆశా వర్కర్, కుటుంబ సభ్యుల సహాయంతో కౌశిబాయి భర్త ఆమెను తన భుజంపై మోస్తూ అంబులెన్స్ వరకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

### రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి

**న్యూఢిల్లీ,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్):**

చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.







## విద్యార్థుల పరిజ్ఞాన అభివృద్ధికి నెట్ అవసరం

తిరుపతి జిల్లాలో భారత్ నెట్ అమలుపై ఎంపి గురుమూర్తి ప్రశ్న
పార్లమెంటుమ్ సాక్షిగా ప్రశ్నలు లేవనెత్తిన ఎంపీ
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ కృషి
విద్యా సంక్షేమాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి

2

## టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

డ్రోన్ టెక్నాలజీతో అంటు వ్యాధుల నివారణ
అవేర్ 2 ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

వివరాలు 2లో



## ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు

సమాజానికి అందించే బాధ్యత!
డిప్యూటీ సీఎం భట్టి

2

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
సామాన్యుడి ఆయుధంగా

# దగా పడుతున్న 'దేశం'

మొదటి పేజీ తరువాయి

కాలరాస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతుండడమే కాకుండా ఎన్నికల నియమావళిని చేతుల్లోనికి తీసుకొని ఎన్నికల్లో గట్టెక్కడం సులువైన మార్గంగా ఎంచుకుంటుందన్నారు.బిజెపి అనుబంధ సోషల్ మీడియాలలో ప్రతిపక్షాల నోరును నొక్కే విధంగా దుష్ప్రచారాలను తప్పుడు ప్రచారాలను కొనసాగిస్తూ ఇంకెంతకాలం పబ్బం కడుక్కుంటారో అర్థం లేకుండా పోతుందన్నారు.నిజాయితీగా ఎన్నికలు జరిగినప్పుడు కేంద్ర ఎన్నికల అధికారులు ఎన్నికల నియమావళికి సంబంధించిన వెబ్ సైట్ ను ఎందుకు మూసివేసారని సూటిగా ప్రశ్నించారు.2023/2024 ,అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రం అక్రమాలకు పాల్పడినట్లు వందల కొద్ది ఆధారాలు ఆలస్యమైన వెలుగులోనికి వస్తున్నప్పుడు వాటన్నిటికీ ప్రధానమంత్రి స్థాయి నాయకుడు జవాబుదారితనం ప్రదర్శిస్తూ సమాధానం చెప్పాల్సింది పోయి భజన బ్యాచ్ లను కౌంటర్ బ్యాచ్ లను ప్రతిపక్షాల మీదికి ఉసిగొలుపుతూ పోలీస్ వ్యవస్థను చేతిలోకి తీసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను అప్రతిష్ట పాలు చేయడం కోసం ప్రతిపక్ష నాయకులను ఎక్కడికక్కడ అనిచివేస్తూ కేసులో పాలు చేస్తున్నారన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికల నియమావళి ఎప్పుడో దారితప్పిపోయిందని దానికోసం ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల అనంతరం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి తన బాధను తన వేదనను సమాజానికి తెలియజేశారన్నారు. వాస్తవానికి సుమారు మూడు లక్షల కోట్ల రూపాయల విలువైన సొమ్మును ప్రజా సంక్షేమానికి కేటాయించి ప్రజలకు నేరుగా చేరవేసి ప్రజల విలువలకు అనుగుణంగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడడం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి తెలుగు ప్రజలను ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యేలా చేసిందన్నారు.ఎన్నికల నియమావళి సజావుగా సాగినప్పుడు దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంటు స్థానాల్లోని ఓటర్ లిస్టులో జాబితా,పోలైన ఓట్ల సంఖ్య,ఎన్నికల అధికారులు వెబ్సైట్లో పోలింగ్ శాతం నమోదు చేసిన సంఖ్యను పరిశీలిస్తూ గెలుపోటములను ఫలితాల రూపంలో విడుదల చేసిన ఎన్నికల అధికారులు ప్రతి నియోజకవర్గంలో పోలైన ఓట్లకు మెజారిటీ ఓట్లకు ఏ విధమైనటువంటి సంబంధం లేకుండా ఫలితాలను విడుదల చేసి ప్రజల ఓట్లను కొల్లగొట్టినారన్నారో.చాలా సందర్భాలలో ఎన్నికల అధికారులు ఎన్నికల షెడ్యూల్స్ విడుదలయ్యాక కొత్త ఓటర్ లిస్ట్ జాబితాలను సిద్ధం చేసి ఎన్నికలు నిర్వహించడం అనేది చాలా అరుదుగా చూస్తున్నామన్నారు.అందులోనే ఎక్కువ శాతం తప్పుడు ఓట్లు నమోదు చేయబడ్డట్లు అవన్నీ ఎలా పోలయ్యాయో ఓట్లు వేసింది ఎవరో ఈవీఎం వివి ప్యాడ్ల బ్యాలెట్ ఆధారాల లెక్కలు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారని ప్రశ్నించారు.ఏ పార్లమెంట్ స్థానాల్లో తప్పులు జరిగినవని ప్రతిపక్షాలు భావిస్తున్నారో వాటి ఆధారాలు అడిగితే తప్పకుండా ఇవ్వగలమని ఎన్నికల సంస్థలు పైపైన తెలియజేస్తున్నప్పటికీ లోలోపల ఆధారాలన్నీ కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు అందులో భాగంగానే భారత దేశ ఎన్నికల సంఘానికి సంబంధించిన వెబ్సైట్ను మధ్యంతరంగా మూసివేసారన్నారు.ప్రపంచ దేశాలలో పేరుగాంచిన అమెరికా లాంటి దేశం దేశంభారత ఎన్నికల సంఘంపై అపనమ్మకాన్ని సందేహాలను వ్యక్తపరుస్తూ ఎన్నికల నియమావళిలో పొరపాట్లు జరుగుతున్నాయని బహిరంగంగా ప్రకటించడం భారతదేశన్ని ఒక్కసారిగా ప్రశ్నార్థకంలోనికి నెట్టివేసిందన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినది మొదలుకొని నేటి వరకు నిర్మించబడిన వ్యవస్థలు నిర్వీర్యమై పోతుండడానికి నేటి పాలకులే ప్రధాన కారణమన్నారు.ప్రభుత్వ వ్యవస్థలను అన్నిటిని ప్రైవేటు పరం చేయడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారన్నారు.2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా విద్వాంసాలు సృష్టించబడి మనుషులపై జరిగించబడిన దాడులు 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడు కని విని చూసి ఉండమన్నారు.మనుషుల మధ్య పగలు పెంచుతూ దాడులు చేసుకునే విధంగా ప్రజలను రెచ్చగొడుతూ వాటిని రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారన్నారు.దేశ ప్రజల జీవితాలను శాసిస్తున్నారన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగటలాడుతున్నారన్నారు.న్యాయస్థానాలను శాసిస్తూ నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.అందులో భాగంగానే 11 ఏళ్లుగా ఉన్నత అత్యున్నత న్యాయస్థానాలు కేంద్ర ప్రభుత్వానికి పూర్తి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయన్నారు.చట్టాలను చేతిలోకి తీసుకొని ప్రజలను బలికొంటున్నారన్నారు.దేశభక్తి పేరుమీద దారుణాలకు పాల్పడుతున్నారన్నారు.రాజకీయ ఆధిపత్యం కోసం ఎంతకైనా దిగజారుతూ రాజకీయ విలువలను సమూలంగా శాసిస్తూ సర్వనాశనం చేస్తూ ఏకాదిపద్యపు ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు.11 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశంలోనే అప్పులన్నీ లెక్కలోనికి రావాలన్నారు.సగటు సామాన్య వ్యక్తిపై కొండంత భారాన్ని మోపే అప్పులు భారతదేశంలో ఎందుకు నెలకొల్పబడిన ఏ ఒక్క నేత నేటికీ వివరించలేకపోతున్నారన్నారు.అన్ని రాష్ట్రాల నిధులను తీసుకుంటూ ఏమీ అభివృద్ధిని కొనసాగించారో దేశ ప్రజలకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. ఆర్థికమాన్యం బలపడుతుందని తెగ ప్రచారం చేసుకునే నేతలంతా అదేలా సాధ్యమవుతుందన్నది మాత్రం ప్రజలకు తెలియజేయలేక పోతున్నారన్నారు.భారత సైన్యంపై పగలు పెంచుకొని ఏమాత్రం పట్టింపు లేని పద్ధతిని కొనసాగిస్తున్నారు ఒకవైపు సరిహద్దుల్లో దాడులు జరుగుతుండగా దేశ ప్రజల ప్రాణాలు పోతుండగా పట్టింపులకు పెద్దపీట వేస్తూ రాజకీయాలను బలపరుస్తున్నారు తప్ప భద్రత బలగాలను భద్రత వలయాలను పెంచలేకపోతున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో ఎక్కువ విదేశీ పర్యటనలు కొనసాగించిన నేతగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చరిత్రలోకి ఎక్కారన్నారు.దేశ ప్రజలకు సామాజిక స్వాతంత్రం ఎప్పుడు లభిస్తుందో తెలియదు గానీ ఉన్నపాటుగా దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు గాను విముక్తి లభించాలన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక శక్తులుగా తయారవుతున్నప్పటికీ దేశంలో నిజాయితీగా ఎన్నికలు జరుగుతే ఓటమిపాల ఒక తప్పదన్నారు.దగా పడుతున్న దేశాన్ని దరిద్రపు ఊబిలో నుండి పైకి లేవనెత్తుకోవాల్సిన బాధ్యత ప్రతిపక్షాల మీదనే కాకుండా భారతదేశంలోని ప్రజలందరిపై ఉందని ఘంటాపదంగా చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి సత్వర మార్గం

**పిజిఆర్ఎస్‌లో వచ్చిన ఆర్జీలకు మొదటి ప్రాధాన్యత**
**గడువులోపు పరిష్కారం చూపాలి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**
**ప్రతి అర్జీకి న్యాయం జరిగేలా పరిస్కారం చేయాలి ఎమ్మెల్యే ఏ బొజ్జల సుదీర్ రెడ్డి పీజీఆర్ఎస్‌కు సుమారుగా 1500 అర్జీలు**

**జై భీమ్ (శ్రీకాళహస్తి – ప్రతినిధి):**

పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. ప్రతి అర్జీకి న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే బొజ్జల సుదీర్‌రెడ్డి కోరారు. పట్టణంలోని పంచాయతీరాజ్ అతిధిగృహంలో సోమవారం నియోజవకర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు.ఆర్జిదారుల నుండి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఆర్డీవో భానుప్రకాస్‌రెడ్డి అర్జీలు స్వీకరించారు. సుమారు 1,500 వరకు అర్జీలు వచ్చాయి. మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వచ్చిన అర్జిదారులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వృద్ధులకు, వికలాంగులకు వీల్ చైర్లను కూడా ఏర్పాటు చేసి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. వారి నుంచి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. శ్రీకాళహస్తి డివిజన్లోని తహసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారులు ప్రజా సమస్యల పరిస్కార వేదికలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలపరుస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక శ్రీకాళహస్తి పట్టణంలో ఎమ్మెల్యే బొజ్జల సుదీర్‌రెడ్డి కోరిక ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు. దీని వల్ల మీరు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేదన్నారు. మీరు పిజిఆర్ఎస్ నందు ఇచ్చిన ప్రతి అర్జీకి తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మరొకసారి సెప్టెంబర్ మాసంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరుపే కోరగా వారు తక్షణమే స్పందిస్తూ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసి అర్జీలను స్వీకరిస్తూ ప్రజల సమస్య లను వింటూ అప్పటికప్పుడే పరిష్కారం చూపుతూ, పరిష్కారం కానీ వాటిని నిర్దేశించిన గడువు లోపల పరిష్కారం చూపేలా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల వద్దనుండి స్వీకరించిన ప్రతి అర్జిని ఆన్లైన్లో నమో చేసిన వాటిపై తానే ప్రత్యేకంగా పరిశీలించి ప్రతి నెల ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు కాగా స్పెషల్ డ్రైవ్ ద్వారా ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, వాటిని ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 1500 అర్జీలు వచ్చాయని అందులో అత్యధికముగా 80 శాతం వరకు భూసమస్యలు, రెవెన్యూసమస్యలకు సంబంధించినవి అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. స్పెషల్ డ్రైవ్ పి జి ఆర్ ఎస్ లు నిర్వహించడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా సమస్యలను పరిష్కరించేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరసింహమూర్తి, ఏ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ భరత్ రెడ్డి, శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ పి. భవాని ప్రసాద్, రేణిగుంట,శ్రీకాళహస్తి, ఏర్పేడు, తోట్టంబేడు తహసీల్దార్లు,పలు శాకల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

**డ్రోన్ టెక్నాలజీతో అంటు వ్యాధుల నివారణ**
**అవేర్ 2 ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు**

**అమరావతి,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్) :**

టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించి అసాంఘిక కార్యకలాపాలను అణచివేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, జీరో మలేరియా లక్ష్యంతో ముందుకు సాగాలని ఆదేశించారు. డ్రోన్ల సాయంతో హాట్ స్పాట్‌లను గుర్తించి, వెంటనే కంటామినేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణతో రౌడీ షీటర్లలో భయాందోళన కలిగించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలోని ఆర్టీజిఎస్‌ను సందర్శించి 'అవేర్ 2.0'ను ప్రారంభించారు. అవేర్ డాష్‌బోర్డ్ ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలో నీటి లభ్యతను పరిశీలించారు. అలాగే రియల్ టైమ్ స్క్రీన్‌పై వాహనాల ట్రాఫిక్ రద్దీని పరిశీలించి, తక్షణ చర్యలకు సూచనలు ఇచ్చారు. అనంతరం సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో ఆర్టీజిఎస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, ఎఐ సాంకేతికత ద్వారా గాలి నాణ్యతను మానిటర్ చేయాలని సూచించారు. ఈ మీటింగ్ లో అవేర్ డేటా అక్విజిషన్ ట్రాకర్ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షపాతం పడే ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి, స్థానిక సాగునీటి సంఘాలు, సంబంధిత ఇంజనీర్లను ముందస్తు చర్యలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమగ్ర సమీక్షలో ప్రజా భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, నేర నియంత్రణ వంటి అంశాలపై -టె-క్నాలజీ ఆధారిత పథకాలను సీఎం ముఖ్యంగా ప్రస్తావించారు.



# విద్యార్థుల పరిజ్ఞాన అభివృద్ధికి నెట్ అవసరం

**తిరుపతి జిల్లాలో భారత్ నెట్ అమలుపై ఎంపి గురుమూర్తి ప్రశ్న**
**పార్లమెంటుమ్ సాక్షిగా ప్రశ్నలు లేవనెత్తిన ఎంపీ**
**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ కృషి**
**విద్యా సంక్షేమాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి**

**జై భీమ్ శ్రీకాళహస్తి – ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించేందుకు కేంద్ర బడ్జెట్‌లో భారత్ నెట్ కార్యక్రమం రూపొందించారని ఎంపి గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గూర్చి సోమవారం పార్లమెంటులో ప్రశ్నించారు. భారత్ నెట్ అమలుకు కేంద్ర ప్రభుత్వం, టెలికమ్యూనికేషన్స్ శాఖ, విద్యా శాఖల మధ్య ఎలాంటి సమన్వయం ఉందో వివరాలు కోరారు. తిరుపతి జిల్లా తోపాటు రాష్ట్రంలో ఎన్ని పాఠశాలలకు భారత నెట్ ప్రాజెక్టు ద్వారా ఇంటర్నెట్ కనెక్టివిటీ కల్పించబడిందో వివరాలను కోరారు. తిరుపతి జిల్లాలోని అర్హత కలిగిన పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికలు చేపట్టిందో వివరాలు తెలుపాలని ఎంపీ కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్య శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇస్తూ, భారత్ నెట్ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ సెకండరీ పాఠశాలలకు దశలవారీగా బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలో డిజిటల్ విద్యను ప్రోత్సహించడానికి ఇప్పటి వరకు 147 పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని మరో 154 పాఠశాలలకు కనెక్టివిటీ ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం మీద 6,930 ప్రభుత్వ సెకండరీ పాఠశాలలకు గాను, ఇప్పటికే 2,910 పాఠశాలలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. మిగిలిన పాఠశాలలకు కూడా దశలవారీగా కనెక్టివిటీ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.ఎంపి డాక్టర్ గురుమూర్తి పార్లమెంట్ లో మాట్లాడు తూ గ్రామీణ ప్రాంతాలలో డిజిటల్ విద్యను ప్రోత్సహించడంలో బ్రాడ్‌బ్యాండ్ కీలక పాత్ర పోషిస్తోందని ఎంపి గురుమూర్తి పేర్కొన్నారు. ఆన్‌లైన్ తరగతులు, వీడియో లెక్చర్లు, ఈ-బుక్స్ వంటి నాణ్యమైన విద్యా వనరులను అందుబాటులోకి తెచ్చి, పట్టణాల విద్యార్థులతో గ్రామీణ విద్యార్థుల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించుతుంది. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేని పరిస్థితుల్లో కూడా విద్యాభ్యాసం కొనసాగేందుకు అవకాశం కల్పిస్తుంది. ఉపాధ్యాయుల శిక్షణ, ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లు, మల్టీ లాంగ్వేజ్ లెర్నింగ్‌కు ఇది దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్తులో వారి ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తుందని ఆయన తెలిపారు. ఈ సౌకర్యం ద్వారా గ్రామీణ పాఠశాలలు మాత్రమే కాదు, స్థానిక సమాజం మొత్తానికీ ప్రయోజనం చేకూరుతుందని త్వరితగతిన అర్హత కలిగిన అన్ని పాఠశాలలో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపి డిమాండ్ చేశారు.

# దారి మూసి వేయబడిన దుర్మార్గం

**నాచారం లో నిరుపేద విద్యార్థులు ఆవేదన**
**విద్యార్థుల రాకపోకలకు అంతరాయాలు సృష్టిస్తున్నారు**
**పేద విద్యార్థులపై పగబడితే పుట్టగతులు ఉండవు**

**నాచారం(జై భీమ్ న్యూస్)**


వెస్లీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ (టి డబ్ల్యు ఏ) నాచారంలో చదువుతున్న నిరుపేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే దారులు మూసివేయబడటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలంటూ హైడ్రా కమిషనర్, జిల్లా కలెక్టర్, జీ.హెచ్.ఎం.సి. కమిషనర్, డి.ఇ.ఓ.లకు పాఠశాల నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. పిల్లల విద్య హక్కు కాపాడాలని,నిరుపేదల భవిష్యత్తు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు,తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు

**సమాజానికి అందించే బాధ్యత! - డిప్యూటీ సీఎం భట్టి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచించ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండి' అని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.



## సంపాదకీయం

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ది ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఓ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదం

### ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటు

**న్యూఢిల్లీ,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు సోమవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. సెలక్షన్ కమిటీ- చేసిన సిఫార్సుల మేరకు కొత్త బిల్లును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టారు. బిహార్ ఓటర్ల సమగ్ర సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో సభలో బిల్లుపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు ప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటి చర్చా జరగకుండానే మూజువాణి ఓటుతో సభామోదం పొందింది. బిల్లు పాసైన అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. ఈ బిల్లును రాజ్యసభ ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ముందుకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో కొత్త చట్టంగా మారి 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో లోక్‌సభలో కేంద్రం ఆదాయపు పన్ను బిల్లు, 2025ను ప్రవేశపెట్టింది. దానిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో బిల్లును సెలక్ట్ కమిటీ-కి పంపించింది. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని పార్లమెంటు సెలెక్ట్ కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం కొత్త ఆదాయపు పన్ను బిల్లు-2025ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెలక్ట్ కమిటీ- సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు- మంత్రి వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి 66 బడ్జెట్లలో ఎన్నో సవరణలు జరిగాయి. సంక్లిష్టంగా తయారన ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త బిల్లును రూపొందించారు. సవరించిన కొత్త బిల్లు దశాబ్దాల నాటి పన్ను నిర్మాణాన్ని మరింత సులభతరం చేస్తుందని, వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, అనవసరమైన వ్యాజ్యాలను నివారించడానికి సహాయపడుతుందని బైజయంత్ పాండా అన్నారు.

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం





### కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

### ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

### ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు

**న్యూఢిల్లీ,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది.

# పార్లమెంట్‌లో అదే రభస

### బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు

### ఉభయ సభలు వాయిదా

### అనుమానాల నివృత్తిపై భేటీకి ఇసి సమ్మతి

**న్యూఢిల్లీ,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మ-క్కై-÷-కందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

### ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది

### ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు

### హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ

**న్యూఢిల్లీ,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రదించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ఎస్.డీ.డీ కాలనీ గణపతి నవరాత్రి ఉత్సవ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఎస్.డి.డి గణపతి నవరాత్రి ఉత్సవ నూతన కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా గూడూరు రవీందర్ రెడ్డి హన్మకొండలోని వడ్డెపల్లి వంద ఫీట్ల రోడ్డులోని ఎస్.డి.డి కాలనీలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం కోసం కాలనీ కమ్యూనిటీ పార్కులో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులు పడి వినాయక మండపం నిర్మాణం చేపట్టడం జరిగిందని అది మన కాలనీలోని మొదటి అభివృద్ధి నిర్మాణమని వినాయకుని మండపం తోనే మన కాలనీకి అన్ని శుభాలు,ఆ గణనాథుని ఆశీస్సులు మన కాలనీపై ఉన్నాయి కాబట్టే మన కాలనీ విజయపథంలో ముందుకు పోతుందని, బురద మడుగు నుండి ఆకుపచ్చ అభివృద్ధి కాలనీగా అవతరించిందని అందుకే గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని దీనికి అందరి సహాయ సహకారాలు అందించి ఆ గణనాథుని ఆశీస్సులు పొందాలని అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవ కమిటిని కాలనీవాసుల సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా పొన్నోజు వీర బ్రహ్మాచారి వ్యవహరించారు. అధ్యక్షుడిగా డాక్టర్ నల్లాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రొయ్యల సత్యం,సంయుక్త కార్యదర్శిగా చెన్నూరు బాబురావు,కోశాధికారిగా రాంపెల్లి రాజ ప్రభూ,సాంస్కృతిక కార్యదర్శి అటిక రాజు,గౌరవ అధ్యక్షుడిగా పోన్నాజు వీరబ్రహ్మాచారి. సభ్యులుగా తంగళ్ళపల్లి శంకరాచారి,కటకం శివప్రసాద్,యెలసాని అయోధ్య,వనం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవ కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని కాలనీలోని ప్రతి వీధి నుండి ఒక సభ్యుడు ఉండే విధంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు, ఈ ఎన్నికకు సహకరించిన కాలనీ పెద్దలు,కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతీ సంవత్సరం లాగానే ఈసారి కూడా భారీ ఎత్తున గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని, విధిగా ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని కార్యాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ నల్లాని శ్రీనివాస్ కోరారు.

# విద్య, వైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి

**ఈ నెల 12వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

విద్యారంగాన్ని, వైద్య రంగాన్నీ ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వరంగల్ నుండి ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో అఖిల భారత ప్రజాతంత్రవిద్యార్థి సమాఖ్య (ఏ. ఐ. ఎఫ్. డి. ఎస్), అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏ . ఐ.ఎఫ్.డి. వై) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేద చెవిన పెడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని వారు అన్నారు. చివరికి మంత్రులు ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య, వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందనిద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు. తక్షణమే విద్య వైద్య రంగాలను ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు టీఎస్ డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఏఐఎఫ్ డి వై జాతీయ ఉపాధ్యక్షులు గాధగొని రవి, సోదర సంఘాలు, వామపక్ష విద్యార్థి యువజన సంఘ రాష్ట్ర నాయకత్వం కూడా హాజరవుతున్నారు. కావున అధిక సంఖ్యలో విద్యార్థులు యువకులు హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతున్నామని విప్లవ అభివందనంతో గడ్డం నాగార్జున ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



# రాజీవ్ సివిల్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమం

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

రాజీవ్ సివిల్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు, సివిల్ సప్లై మంత్రి పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు వినోద్, గండ్ర సత్య నారాయణ రావు, రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొనడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం నుండి రాజీవ్ సివిల్ అభయ హస్తం కింద ప్రోత్సాహం తీసుకుంటున్న సివిల్స్ అభ్యర్థులకు అభినందనలు. ఈ దేశంలో అత్యున్నత స్థానాన్ని అధిరోహించే అవకాశం లో మీకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది..అండగా ఉంటుంది. తెలంగాణ గౌరవాన్ని దేశ స్థాయిలో నిలబెట్టాలి. మీ గ్రామాన్ని మండలానికి ,జిల్లాకు ప్రాంతానికి తల్లిదండ్రులకు పేరు తేవాలి. ఉప ముఖ్యమంత్రికి సంబంధించిన శాఖ, సింగరేణి ఎండీ బలరాం, ఇతర అధికారులు ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీ అందరికీ శుభం జరగాలి.. మీకు ఆశీర్వాదం ఉంటుంది.శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గౌరవాన్ని దేశ వ్యాప్తంగా చుపేట్టాలి. సివిల్స్ లో ఎంపికై మన కర్తవ్యాన్ని నిలబెట్టాలి.







# క్రీడల్లో రాణించే వారికి ప్రోత్సహిస్తాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

క్రీడల్లో రాణించే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జె ఎన్ ఎస్ గ్రౌండ్లో నిర్వహించిన లాన్ టెన్నిస్ పోటీల్లో డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన ఏ. ఆర్ ఏసీపీ నాగయ్య, రిజర్వ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ ను పోలీస్ కమిషనర్ సోమవారం సీపీ క్యాంపు కార్యాలయములో అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్. మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో బిజీగా వుండే పోలీసులకు క్రీడలు అటవీడుపుగా వుండటంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని. ముఖ్యంగా క్రీడల్లో రాణించే వారికి శాఖపరమైన ప్రోత్సాహకాలతో పాటు నగదు రివార్డ్ లను అందజేయడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పలుసూచనలు చేసిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోచంమైదాన్ దగ్గర ఉన్న ఎస్ఆర్ జూనియర్ కాలేజీ నందు జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కే. సుజాత ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరంగల్ ట్రాఫిక్ పాల్గొని రోడ్ భద్రత నియమాలను ఎలా పాటించాలి, రోడ్ పై వెళ్ళేటప్పుడు అందరూ హెల్మెట్ ధరించాలి, కార్ లో వెళితే సీట్ బెల్ట్ తప్పక ధరించాలి, మద్యం త్రాగి వాహనాలు నడపవద్దు, ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకోవాలి, బండి పేపర్స్ కరెక్టు గా ఉంచుకోవాలి, రోడ్ పై ప్రయాణం చేసేటప్పుడు నెమ్మదిగా వెళ్ళాలి, అతి వేగంగా నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు, మీరు మీ బంధువులకు ఈ రోడ్ భద్రతా నియమాల గురించి వారికి చెప్పి, వారికీ అవగాహన కల్పించాలని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరర్లు, కాలేజీ విద్యార్థులు సుమారు 100 మంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల చేత ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, అతివేగాన్ని నివారించి సరియైన మార్గంలో నడుపుతామని, మా బంధువులతో కూడా చెపిస్తాం అని ప్రతిజ్ఞ చేపించనైనది.

# ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి




**భూపాలపల్లి. జై భీమ్ న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీస్ పోలీసులు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది పిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ తెలుసుకునీ, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా దివాస్ లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలనీ, ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

# పెద్దమనసు చాటుకున్న మంత్రి పెమ్మసాని

**వృద్ధుడిని సొంత వాహనంలో ఆస్పత్రికి తరలింపు**

**గుంటూరు,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురై అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని తన కాన్వాయ్‌లోని వాహనంలో ఆస్పత్రికి తరలించారు. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు మీదుగా పెమ్మసాని కాన్వాయ్ మంగళగిరి వైపు వెళ్తుండగా.. రోడ్డు పక్కన అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని గుర్తించారు. వెంటనే కారు దిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న వృద్ధుడి వద్దకు వెళ్లారు. ఘటన వివరాలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. చిన్న వడ్లపూడికి చెందిన యేళ్ల వెంకటేశ్వరరావు అనే వృద్ధుడు ద్విచక్రవాహనంపై వెళు_ండగా ఓ లారీ ఢీకొట్టడంతో ఆయన చేయికి తీవ్ర గాయమైంది. గాయపడ్డ వృద్ధుడి చేతికి పెమ్మసాని కట్టు- కట్టారు. అనంతరం కాన్వాయ్‌లోని వాహనంలో ఆ వృద్ధుడిని చికిత్స నిమిత్తం మంగళగిరిలోని ఆస్పత్రికి తరలించారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీలో పాల్గొన్న డిఎంహెచ్ఓ అప్పయ్యతో పాటు పాల్గొన్న డిఈఓ వాసంతి






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా హన్మకొండలోని లష్కర్ బజార్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతితో కలిసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు విడతలుగా 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లల్లో నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం చేపడుతున్నామని,1636 సెంటర్ లలో 235000 మంది పిల్లలకు మాత్రలు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. నులి పురుగుల నిర్మూలన మాత్ర తీసుకోవడమే కాకుండా నివారించుటకు వ్యక్తిగత పరిశు భ్రతను పాటించాలని ముఖ్యంగా మలవిసర్జన తర్వాత భోజనానికి ముందు,ఆటలాడిన తరువాత చేతులను శు భ్రంగా కడుక్కోవాలి అని ఆరుబయట మలవిసర్జన చేయరాదని మరుగుదొడ్లను మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. పిల్లలలో రక్త హీనత ఏర్పడటానికి కారణాలను అలాగే రక్త హీనతలో కేటగిరిలను వివరించారు. మాప్ అప్ రౌండ్ ఈ నెల 18 వ తేదీన నిర్వహించబడుతుందన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఏకాగ్రత, ఆసక్తి ఉంటుందని తద్వారా చదువులో రాణించగలుగుతానన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యానికి సంబ%శీ%ధించి నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, చుట్టూ ఉన్న ప్రజలకు తెలియచేయాలన్నారు. సరియైన పద్ధతిలో చేతుల పరిశుభ్రత ఒక అలవాటుగా మారాలన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ రెగ్యులర్ గా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం వల్ల విద్యార్థులలో నూలి పురుగుల ప్రభావం చాలా వరకు తగ్గిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ గీత, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి నెహ్రూ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉమా దేవి, పీహెచ్ఎన్ రమేశ్వరి, సూపర్వైజర్లు బజిలిసమ్మ, రాజేశ్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమ పర్యవేక్షణ అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ హిమ బిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్తధార్ అహ్మద్, డాక్టర్ మంజుల, డివార్మింగ్ డే జరుగుతున్న అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించారు.

## ఢిల్లీ వీధుల్లో ఒక్క వీధి కుక్క ఉండొద్దు : సుప్రీంకోర్టు




**ఢిల్లీ జై భీమ్ న్యూస్**

దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాలైన నేషనల్ క్యాపిటల్ రీజియన్ లోని వీధి కుక్కలను షెల్టర్లు కు తరలించాలని సుప్రీంకోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది, వీధి కుక్కల బెడద కుక్క కాటు రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండడం వల్ల ఆందోళన వ్యక్తం వ్యక్తం చేస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది, ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఢిల్లీ-ఎన్సీఆర్లో ఉన్న అన్ని వీధి కుక్కలను గుర్తించి, వారం లోపు తరలించాలని సూచించింది, ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రజల ఆందోళ నలను ప్రతిబింబించాయి. ముఖ్యంగా రేబిస్‌తో చనిపోయిన వారిని ఎవరు తిరిగి తీసుకు వస్తారని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. వీధి కుక్కల బెడద కేవలం ఒక ఇబ్బందికరమైన అంశం మాత్రమే కాదని.. అది ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే తీవ్రమైన ప్రజా భద్రతా సమస్య అని సుప్రీం కోర్టు పేర్కొంది. వీధి కుక్కలు, వాటిని పెంచుకునే ప్రజల హక్కుల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయ పడింది. కానీ మనుషుల ప్రాణాల కంటే జంతువుల సంక్షేమం ముఖ్యం కాదని కోర్టు స్పష్టం చేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏదైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

## గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ విస్తరణ కోసం కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**న్యూఢిల్లీ జై భీమ్ న్యూస్**



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్‌లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. ఈ విషయం పై ఆమె లోక్‌సభలో ఎంపీ ప్రశ్నించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి గారు సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్‌లో 170 మంది యువతకు ఆన్‌లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్ డీసీ), గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (జెమ్)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అలాగే 2023 సెప్టెంబర్ 4న మెటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణను బలోపేతం చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఈ-కామర్స్ శిక్షణ మరింత విస్తరింప చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. దీంతో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామీణ, గిరిజన యువతకు స్థిరమైన ఆదాయాన్ని అందించడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.


## హాస్టల్‌లో మెరుగైన వసతులు ఉండాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాస్టల్‌లో మెరుగైన వసతులు ఉండాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థినుల సంఖ్యను, అక్కడ ఉన్న వసతులు, మధ్యాహ్న, భోజనం మెనూ చార్ట్, కూరగాయలు, తదితర నిత్యావసరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. వాటిని గురించిన వివరాలను అదనపు కలెక్టర్ ప్రిన్సిపల్ జ్యోత్స్న ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం భోజనం అందించాలని, నిబంధనల మేరకు మెనూ పాటించాలన్నారు. పాఠశాల మొత్తం పరిశుభ్రతను పాటించాలన్నారు. బాలికల హాస్టల్ కాబట్టి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హాస్టల్ ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ధర్మారం హైస్కూల్లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**డాక్టర్ సత్య శారదా దేవి జిల్లా కలెక్టర్ వరంగల్**




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వరంగల్ ఆధ్వర్యంలో గీసుగొండ మండలంలోని ధర్మారం హైస్కూల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ముఖ్య అతిథిగా పాల్గొని హైస్కూల్లో పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మందు ఆల్బెండజోల్ టాబ్లెట్ను మింగించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, ఆగస్టు మాసంలో పిల్లలలో రక్తహీనతను నివారించడానికి నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. జిల్లాలోని ఒకటవ సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శరీరంలో నులిపురుగులు ఉండడం వలన పిల్లల శారీరిక, మానసిక ఎదుగుదల లేక చదువులో రాణించలేక పోతున్నారు. ఇందుకోసం ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించినారు. జిల్లాలోని సంబంధిత శాఖల సిబ్బంది అందరూ పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించుట ద్వారా వ్యాధులకు దూరంగా ఉండాలని కోరారు. పాఠశాలలో పిల్లలందరికీ డి వార్మింగ్ డే కార్యక్రమం గురించి అవగాహన కల్పించడానికి పాఠశాలలోని దృశ్యమాలిక ద్వారా వీడియోలు ప్రదర్శించాలని పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది పాఠశాల పిల్లలందరికీ హ్యాండ్ వాష్ టెక్నిక్ గురించి వివరించి పిల్లలతో చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో 1,96,160 మంది విద్యార్థులు విద్యార్థులు ఉండగా ఇందులో 1,84,157 (93.88) మందికి ఆల్బెండజోల్ పంపిణీ చేయడం జరిగినదని తెలిపినారు. సోమవారం ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని పిల్లలకు తిరిగి (మొప్ అప్) 18 ఆగస్టు 2025 రోజున ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ , డాక్టర్ కొమురయ్య, స్థానిక తహసిల్దార్ రియాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ శౌర్య శరణ్య, డాక్టర్ అరుణ్, డాక్టర్ నేహా, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ వి.పి.గౌతమ్**

**మడిపల్లిలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, 31 వ డివిజన్ లో గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ ఎండి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లిలో నిర్మాణంలో ఉన్న పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, అధికారులతో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించి వాటి పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కాబట్టి లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులన త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి బిల్లుల చెల్లింపునకు జరిగిన పనులకు పేమెంట్ చెల్లించే విధంగా ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత నిర్మాణ దశ ఫోటోలను అప్డేట్ చేయాలన్నారు. అదేవిధంగా హనుమకొండ నగరంలోని 31వ డివిజన్ న్యూ శాయంపేటలో పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది





**రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దు**

**పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం**

**నాడు రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ నేడు మళ్లీ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**దొరపాలించిన పదేళ్ల కాలం లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ఘనత బిఆర్ఎస్ పార్టీది**

**నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ 18 నెల్ల కాలం లోనే రేషన్ కార్డు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ**

**కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ఎమ్మెల్యే నాగరాజు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ అందించే బాధ్యత నాదన్న ఎమ్మెల్యే నాగరాజు**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హసన్ పర్తి మండల, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1, 2, 55, 56, 65, 66 డివిజన్ల, గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు సోమవారం హసన్ పర్తి కేడిఆర్ ఫంక్షన్ హాల్ నందు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. తొలుత నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు రేషన్ కార్డ్ డీలర్లు, ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మట్టెడ సునీత ఎమ్మెల్యే నాగరాజు గారికి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజెపి నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతానగరం గ్రామ టిఆర్ఎస్, బిజెపి నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ, 104, 108, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు ప్రయాణం,కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు .ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చల్లా ప్రసాద్ ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె దయాకర్ 56వ డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు గడ్డం శివరామ్ మాజీ దేవస్థాన చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి జోరిక పూల బత్తుల స్వాతి తంగళ్ళపల్లి అరుణ పాల్లెపు అనుష, శనిగారపు అనిత, రణధీర్ మాదరబోయిన రవి, డీటీలు రహీం పాషా, ఆర్ఐలు ఫాజిల్, ప్రసాద్, రంజిత్ డివిజన్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులోని నైవేలిలో తీజ్ ఉత్సాహం కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు





హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

బంజారా టీజ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో తమిళనాడు నైవేలిలో బంజారా 30 కుటుంబాల తో ఒకే చోట తీజ్ పండుగ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం తొమ్మిది రోజులు మేరమయాడి సేవాలాల్ మహారాజు కు పూజ చేసి సాంప్రదాయ పద్ధతిగా ప్రతిరోజు బుట్టలో నీళ్లు పోసి కార్యక్రమము బంజారా పెండ్లి గాని అమ్మాయిల చే ఉదయం మధ్యాహ్నం సాయంత్రం నీళ్లు పోసి పూజ చేసి ప్రతిరోజు సాయంత్రం ఆటపాటలతో సాంప్రదాయ పద్ధతిగా అన్నదాన కార్యక్రమం తీజ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమములు ఇస్తున్న బంజారా నైవేలి బిడ్డలు వేరే వేరే ప్రదేశాల నుండి వచ్చిన ఉద్యోగం కోసం ఒకే చోట తీజ్ పండుగ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం ఇందులో ముఖ్యులు కేతావత్ సందీప్ కుమార్ మాధవి, నిహా శ్రీ, దీవిన్, సునీత శ్రీనివాస్ నాయక్, సౌజన్య గోవిందు నాయక్, శ్రీలక్ష్మి హరి కిరణ్, జీవిత ఉపేందర్, స్వాతి లచ్చిరాం, రమాదేవి సంతోష్, విజయలక్ష్మి నాగరాజు, సాహితీ నితిన్, ఇందు కృపాకర్, గౌతమి రాజ్ కుమార్, సుజాత శ్రీనివాస్, స్వప్న నరేష్, ఝాన్సీ శ్రీరాములు, ప్రియాంక లక్పతి, సునీత సునీల్, రాహుల్ మరియు తదితరులు టీజ్ ఉత్సాహ కమిటీలో ఉత్సాహంగా పాల్గొని తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో సహకరిస్తున్న బంజారా ముద్దుబిడ్డలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా తీజ్ ఉత్సవ కమిటీ.

## వంగపహాడ్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఈరోజు పిఏసిఎస్ వంగపహాడ్ ప్రాథమిక సహకార సంఘంలో హన్మకొండ డిసిఓ జిల్లా సహకార శాఖ అధికారి బి సంజీవరెడ్డి ఆదేశానుసారం సంఘ నోడల్ అధికారి సూచన మేరకు పిఏసిఎస్ ఛైర్మెన్ మేరుగు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎఫ్ పి ఓ( రైతు ఉత్పత్తిదారుల సంఘం) గురించి రైతులకు వివరించడం జరిగింది. అధ్యక్షుల వారి సమక్షంలో వంగపహాడ్ గ్రామ రైతులు ఎఫ్ పి ఓ సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగపహాడ్ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సీఈవో పరమేష్ ములకలపల్లి మహేష్ గండు రమేష్ సిలివేరు స్వామి రాజయ్యలు పాల్గొన్నారు.

## ఆల్బెండైజల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పలువురు అధికారులు



హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ పరిధిలోని ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు నులిపురుగుల నివారణలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను మండల కేంద్రంలో డాక్టర్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, ఎంఈఓ శ్రీధర్ పిల్లల చేత మింగించి ప్రారంభించడం జరిగింది. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ పరిధిలోని అంగన్వాడి సెంటర్లు, పాఠశాలలలో, జూనియర్ కాలేజీలలో 9294 పిల్లలకు గాను 8848 పిల్లలకు మింగించడం (95 శాతం) జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్లు, హెచ్ ఇ వో రవీందర్, పి హెచ్ ఎన్ లీల,హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, అమృత, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లా కాలేజీలో ముగిసిన ఓరియంటేషన్ తరగతులు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

సుబేదారిలోని కేయు న్యాయ కళాశాలలో నేడు 2024 బ్యాచ్ కి చెందిన న్యాయ విభాగపు పిహెచ్.డి స్కాలర్ల కోర్స్ వర్క్ కి సంబంధించి జరిగిన ఓరియంటేషన్ తరగతులు నేటితో ముగిసాయి. న్యాయ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యతిగా కేయూ రిజిస్టర్ వి.రామచంద్రం హాజరై,ఓరియంటేషన్ తరగతులుపూర్తి చేసుకున్న స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ వారం రోజుల్లో నేర్చుకున్నా విషయ పరిజ్ఞానాన్ని తాము భవిష్యత్తులో తయారు చేసే పిహెచ్. డి సిద్ధాంత వ్యాసంలో ఉపయోగించి మంచి నాణ్యతతో, ఉన్నత ప్రమాణాలతో కూడిన సిద్ధాంత వ్యాసాన్ని రూపొందించాలని, స్కాలర్లకు ఉపదేశించారు. గౌరవ అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జి రామేశ్వరం, రీసెర్చ్ తయారీలో కష్టపడి, మంచి మెలకువతో అంకిత భావంతో శ్రమించి పాజిటివ్ దిక్పతంతో ఆదర్శవంతమైన పరిశోధకుడిగా ఎదగాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు. ఈ నెల నాలుగో తేదీన మొదలైన తరగతుల్లో చాలా మంది రిసోర్స్ పర్సన్స్ 30 సంవత్సరాలకు పైబడి విషయ పరిజ్ఞానం కలిగిన సంబంధిత సబ్జెక్ట్ నిపుణులతో లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్ కోఆర్డినేటర్ గా వ్యవహరించి తరగతులు నిర్వహించారు. కొచ్చిన్ లోని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి.బి రెడ్డి, మహారాష్ట్ర జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ పోస్ట్ డాక్టోరల్ మాజీ రీసెర్చ్ డిన్ ప్రొఫెసర్ జయకుమార్, వైజాగ్ లోని దామోదం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సి.పి.నందిని, తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ మాజీ రెక్టర్, ప్రస్తుత ఈసీ మెంబర్, మాజీ లా ప్రొఫెసర్ కే ఉమాదేవి, ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ కంట్రోలర్, లైబ్రరియన్ డాక్టర్ ఎం.అంజయ్య, కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ పాలన విభాగపు మాజీ ప్రొఫెసర్ జి రామేశ్వరం, కామర్స్ విభాగపు డీన్, పరీక్షణ నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే రాజేందర్, న్యాయ విభాగం ప్రస్తుత డిన్ ప్రొఫెసర్ ఎం శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుదర్శన్, న్యాయ విభాగం మాజీ ప్రిన్సిపాల్స్, డిన్స్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి, టి విజయ చంద్ర, వారం రోజుల పాటు ఆఫ్ లైన్, ఆన్లైన్ పద్ధతుల్లో రెండు రకాలుగా జరిగిన ఇట్టి తరగతుల్లో రీసెర్చ్ మెథడాలజీ కి సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘమైన ఉపన్యాసల ద్వారా పిహెచ్.డి స్కాలర్లకు బోధించారు. వారం రోజుల కోర్స్ పూర్తి చేసుకున్న స్కాలర్లు అత్యధిక సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఓరియంటేషన్ తరగతులుఆర్గనైజ్ చేసిన ప్రిన్సిపాల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిధి హాజరైనా రిజిస్టర్ వి రామచంద్రంని, గౌరవ అతిథిగా హాజరైన ప్రొఫెసర్జి రామేశ్వరాన్ని, ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్ సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుదర్శన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ అతిథులను ఆహ్వానించగా, సిహెచ్. శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ రిజిస్టార్ కోలా శంకర్, అధ్యాపకులు హరి ప్రసాద్,టీసీ సుజాత, జి వేదశ్రీ,లక్ష్మణ్, ఎల్ ఎల్.ఎం విద్యార్థులు, బోధనేత్ర సిబ్బంది పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం

**ప్రజావాణికి 175 అర్జీలు**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 175 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. వి.గణేష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాబుకు కరెంట్ షాక్ ఖాయం

తిరుపతి: గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన చంద్రబాబుకు గట్టి షాక్ తగిలింది.. ఆ తర్వాత ఆయన ఓటమి పాలయ్యారు.. అయితే, మరోసారి చంద్రబాబుకు కరెంట్ షాక్ కొట్టడం ఖాయం అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. విద్యుత్ మీటర్ల పై ఫైర్ అయ్యారు.. డబుల్ ఇంజన్ గవర్నమెంట్ వచ్చినా పాత వైసీపీ ప్రభుత్వం విధానాలే అవలంభిస్తుందని విమర్శించారు.. స్మార్ట్ మీటర్లు బిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది.. అదానీ కంపెనీతో పాటు–గా మరో మూడు కంపెనీలకు దేశ వ్యాప్తంగా విద్యుత్ సంస్థను అప్పగించారు .. స్మార్ట్ మీటర్లు.. ప్రజల మెడకు ఉరితాడు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 63 కేవీ 1 లక్ష 6 వేలకు విక్రయించాల్సి ఉంటే.. ఆ కంపెనీ 2 లక్షలకు విక్రయిస్తుందని దుయ్యబట్టారు నారాయ.. ఇలా ప్రతి వాటిపై భారీగా రేట్లు– పెట్టి రైతులపై పెను భారం మోపుతున్నారని మండిపడ్డారు.. విద్యుత్ సంస్కరణలు తెస్తే ఒకసారి చంద్రబాబుకు షాక్ తగిలింది.. మళ్లీ ఇప్పుడు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడు.

# 14న కరీంనగర్‌లో బిసి కదనభేరీ

**బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర**
**ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు**

**కరీంనగర్,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్):**

బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు- చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదనభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్‌ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు- కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోక్‌సభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శిం చారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి ఛైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని చెప్పారు. శాసనమండలిలో పక్ష నేత మధుసూదనచారి మాట్లాడుతూ.. బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌ఓ చేర్చడమే ఏ-కై-క మార్గమని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బిసిల సంఖ్యను తక్కువగా చూపారని విమ ర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మా త్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. సమావేశంలోఎంఎల్‌సిలు బండ ప్రకాష్, ఎల్. రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, బిసి కమిషన్ మాజీ వకులాభరణం కష్ణమోహన్, జెడ్‌పి మాజీ ఛైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, దావ వసంత, మాజీ ఎంఎల్‌లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్ బాబు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు బండ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కరీంనరగర్ జిల్లా కేంద్రంలోని బిసి కదనభేరి సభ స్థలమైన మహాత్మాజ్యోతిబాపులే మైదానాన్ని నేతలు పరిశీలించారు.

# ఇడి విచారణకు హాజరైన రానా

**హైదరాబాద్,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్):**

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో సినీ నటుడు దగ్గుబాటి రానా సోమవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు రానాను సుమారు నాలుగు గంటలపాటు- విచారించారు. విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో రానా బ్యాంకు లావాదేవాలపై అధిరాకారులు విచిరించినట్లు- తెలుస్తోంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు తీసుకున్న పారితోషకం ఇతర వివరాలపై ఇడి అధికారులు రానాను ప్రశ్నించినట్లు- తెలిసింది. రానా తన బ్యాంకు సంబంధించిన లావాదేవీల వివరాలు అధికారులకు అందించారు. బెట్టింగ్ యాప్ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి వరుసగా నిందితులను విచారిస్తోంది. ఇప్పటికే నటు-లు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకోండ, తాజాగా రానాను విచారించగా, రేపు నటి మంచులక్ష్మిని సైతం ఇడి అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే విచారణకు రావాలని మంచు లక్ష్మికి అధికారులు నోటీ-సులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌పై నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు 29 మందిపై రాష్ట్రంలోని పలు చోట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల ఆధారంగా ఇడి రంగంలోకి దిగింది.

# పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు

**విద్యాశాఖ వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్):**

పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉత్కంఠకు విద్యాశాఖ తెరదించింది. పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు- వెల్లడించింది. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం జివొ జారీ చేసింది. అయితే ఇటీ-వలే ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (కఈఊ÷) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తాయి. దీంతో విద్యాశాఖ అధికారులు పునరాలోచనలో పడ్డారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. దీంతో పాత విధానాన్నే కొనసాగిస్తూ (÷ుషర ఈశె ఊశప) ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత విధానం ప్రకారమే 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు- విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

**ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్) :**

విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్ఠం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారథ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

**అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో వివరాలు**

**అమరావతి,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్):**

ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ పక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే -టె-ట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇవ్వడమైంది. ఈ అవకాశం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

# ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు

**అమరావతి,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ఒక్కో హామీని అమలు చేస్తూ వస్తున్న కూటమి సర్కార్ ఇప్పుడు కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందుబాటు-లోకి రానుంది... ఇక, స్త్రీ శక్తి స్కీమ్ ఆగస్టు 15 నుంచి ప్రారంభంపై ఉత్తర్వులు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యచ్చు. పల్లె వెలుగు. అల్ట్రా పల్లె వెలుగు... సిటీ- ఆర్డినరీ.. మెట్రో.. ఎక్స్ ప్రెస్‌లో ప్రయాణం చెయ్యచ్చు. ఆంధ్రప్రదేశ్ నివాసులైన మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు - ఐడీ ప్రూఫ్‌తో ఉచిత ప్రయాణానికి అర్హులు.. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు ఈ స్కీమ వర్తించదు.. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏసీ బస్సులకు ఈ స్కీమ్ నుంచి మినహాయింపు ఇచ్చారు.. స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు- ప్రభుత్వం వెల్లడించింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు-చేయాలని ఆదేశించింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఇక, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నారు.. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు ఇచ్చింది ఏపీ ప్రభుత్వం.. అర్హులైన ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు- జారీ చేయనుండగా.. ఆ ఖర్చును ఆర్టీసికి ప్రభుత్వం రీయింబర్స్ చేయనుంది ... రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.. రాష్ట్రం వ్యాప్తంగా 8,459 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం కేటాయించారు. ఏడాదికి ఈ పథకం అమలు వలన కోసం రూ.1,950 కోట్లు- కేటాయించ నుంది ప్రభుత్వం.. ఇక, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు చూపించి ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయవచ్చు.. కేబినెట్ భేటీలో ఈ పథకం అమలుపై చర్చించి.. అమోదం తెలిపారు.. అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు- మొదలు అయ్యాయి.. జీరో ఫేర్ టికెట్ మహిళలకు ఇస్తారు.. గుర్తింపు కార్డు మాత్రం ప్రయాణ సమయంలో చూపించాలి.. ఆధార్ కార్డు.. ఓటర్ ఐడీ.. రేషన్ కార్డు.. పాన్ కార్డు కొన్ని గుర్తింపు పొందిన కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటు-ందని స్పష్టం చేశారు.. ఈ పథకం అమలు కోసం మొత్తం ఏపీఎస్ ఆర్టీసీకి 11,500 బస్సులు ఉండగా.. 8,459 బస్సులను మహిళల ఉచిత బస్సు పథకం కోసం కేటాయించింది.. మహిళలకు, చదువుకునే మహిళా విద్యార్థినులకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారు.. ఈ ఏడాదికి ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,950 కోట్లు- నిధులు ఖర్చు చేయనుంది.. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కొత్తగా 700 ఎలక్ట్రిక్ర్ బస్సులు కొనుగోలు చేసింది.. వచ్చే రెండేళ్లలో మరో 1400 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.. అలాగే అవసరమైన సిబ్బందిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది ఏపీ ప్రభుత్వం.

# పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు

**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**కడప,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్):**

వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తిచేశారు. మంగళవారం ఎన్నికలు నిర్వహించనున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయాల్లో ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అధికారులు అందజేశారు. ఈ రెండు జడ్పీటీసీ స్థానాల్లో 11 మంది చొప్పున అభ్యర్థులు పోటీపడుతున్నారు. పులివెందుల జడ్పీటీసీ స్థానం పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో 10,600 మంది.. ఒంటిమిట్ట పరిధిలోని 30 పోలింగ్ కేంద్రాల్లో 24వేల మంది ఓటర్లు తమ ఓటు-హక్కు వినియోగించుకోనున్నారు. రెండు మండలాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు- చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట సరిహద్దు, జిల్లా సరిహద్దులో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు- చేశారు. పులివెందులలో బందోబస్తును కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు స్థానికేతరులు ఉండకూడదని పోలీసులు హెచ్చరించారు.

# ఉచిత బస్సును కూడా తట్టుకోలేక పోతున్న వైకాపా

**గతంలో ఆర్టీసిని నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం**
**ని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**అమరావతి,ఆగస్ట్11(జై భీమ్ న్యూస్):**

అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. అయితే దీనిని వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉంటు-ంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులే 74 శాతం నడుస్తున్నాయి. వాటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. అందుకే ఆ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తున్నాం. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ తరహా బస్సులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. ఆర్టీసీ స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు చేస్తున్నాం. దీని ద్వారా లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి మండిపల్లి తెలిపారు.

# పెద్ద నిర్మాతలతో పోలిస్తే మాకు కష్టాలు ఎక్కువే

**మీడియా సమావేశంలో చిన్న నిర్మాత ఆవేదన**

**హైదరాబాద్,ఆగస్టు11(జై భీమ్ న్యూస్):**

పెద్ద నిర్మాతలతో పోలిస్తే చిన్న నిర్మాతల కష్టాలు వేరని ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ పేర్కొన్నారు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచడంపై అభిప్రాయం వ్యక్తం చేశారు. సినీ కార్మికులకు 30 శాతం వేతనం పెంపు డిమాండ్‌పై టాలీవుడ్‌లో కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలువురు చిన్న నిర్మాతలు మీడియా సమావేశంలో పాల్గొని, తమ కష్టాలు వివరించారు. వంశీ నందిపాటి, బెన్నీ, అనురాగ్, చైతన్య, రాజేశ్ దండా, మధుర శ్రీధర్, శరత్ చంద్ర, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు ఎస్కేఎన్ మాట్లాడుతూ.. సినీ కార్మికులు 30 శాతం వేతనం పెంపు కోరుతున్నారు. మరి, థియేటర్లకు ప్రేక్షకులను ఎవరు రప్పిస్తారు? మా సినిమా బడ్జెట్లకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? అలా చేస్తే 30 శాతం, 40 శాతం కాదు 50 శాతం పెంచుతాం. ఆర్థికంగా నిర్మాతలకు చాలా సమస్యలుంటాయి. 2022లో.. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఒప్పందం మేరకు.. 25 శాతం తగ్గించి ఇవ్వమని చిన్న నిర్మాతలకు ఫెడరేషన్ చెప్పింది. కానీ, ఆ రూల్‌ను యూనియన్లు పాటించట్లేదు. ప్రస్తుతం సినీ వ్యాపారం బాగోలేదు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచి ఇవ్వాలంటే కష్టం. మేం పాన్ ఇండియా స్థాయి సినిమాలు నిర్మించడం లేదు. టికెట్ ధరల పెంపులాంటివి చిన్న నిర్మాతలకు వర్తించవు. మా కష్టాలు వేరని ఆవేదన వ్యక్తం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem




# సుధీర్ బాబు..నిలిఖల్ సినిమాలు

### ఇద్దరికీ పరీక్ష పెట్టనున్న జటాధర, స్వయంభు

ఒక్కోసారి కథ కాదు టైటిల్ లోనే పవర్ కనిపిస్తుంది. ఆడియన్స్ ను ముందు థియేటర్ కి రప్పించేవి –టైటిల్సే. అలాంటి ఓ మంచి టైటిలే జటాధర... ఒక పవిత్రమైన శబ్దం. శివుడి రూపం. శాంతంగా కనిపించినా శత్రువుల మీద శివతాండవం చేస్తాడు. ఇప్పుడు అదే ఫార్ములాతో సుధీర్ బాబు మళ్లీ వచ్చాడు! మాస్ హిట్ కోసం ఎదురు చూస్తున్న సుధీర్ బాబుకు ఈ సినిమా మంచి హిట్ అవుతుందని ఫీలవుతున్నారు ఆయన ఫ్యాన్స్. తెలుగు, హిందీ రెండు భాషల్లో రానున్న ఈ సినిమాలో సోనాక్షి సిన్హా హీరోయిన్. భాగీతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సుధీర్ బాబు ఈసారి ఎపిక్ వార్ జటాధర తో ఎలాంటి హైప్ క్రియేట్ చేసుకుంటాడో చూడాలి...ఈసారి హిట్ కొడితే తెలుగులో ఆయన కెరీర్‌లో టర్నింగ్ పాయింటే అవ్వాలని, ఫెయిల్యూర్స్ ని ఎరేజ్ చేసే ఎపిక్ వార్ జటాధర కావాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇక నిఖిల్ కార్తికేయ 2 వంటి భక్తి , మిస్టరీ, యాక్షన్ థ్రిల్లర్ తో పాన్ ఇండియా విజయం అందుకున్నాడు. ఇప్పుడు అదే షేడ్స్ తో 'స్వయంభు' వస్తోంది. స్వయంభు లో మహాభారతం టచ్, హీరో లుక్‌లో వారియర్ వైబ్రేషన్, విజువల్స్‌లో ఓ ఎపిక్ వార్ ఫీల్ కనిపిస్తోంది. మోషన్ పోస్టర్ , ఓపెనింగ్ గ్లింప్స్ గ్రాండియర్ లుక్ లో కనిపిస్తున్నాయి. ఫుల్ క్లాస్ ఎండ్ మాస్ అప్పీల్ తో ఈ సినిమా రాబోతున్నట్టు కనిపిస్తోంది. డైరెక్టర్ భరత్ క్రిష్ణమాచారి విజువల్ స్కేల్ కు ప్రాధాన్యం ఇస్తున్నాడు. బాహుబలి, ట్రిపుల్ లాంటి విజువల్ వండర్స్ కి రూపం ఇచ్చిన సెంథిల్ కుమార్ స్వయంభుకి సినిమాటోగ్రాఫర్ గా చేస్తున్నాడు. నిఖిల్ సరసన సంయుక్త మీనన్ నటిస్తోంది. దాంతో స్వయంభు మీద భారీ ఆశలే పెట్టుకున్నాడు నిఖిల్. ఇద్దరి యంగ్ హీరోలకు ఇప్పుడు హిట్ అనేది చాలా కీలకం.




# సినిమా వేరు.. వ్యక్తిగత జీవితం వేరు: రష్మిక

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చింది.

## సినీ ప్రేక్షకులక ఇక పండగే

## సందడి చేయనున్న కూలీ, వార్-2

సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. మరో మూడు రోజుల్లో రెండు పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఇందులో ఒకటి సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న కూలీ సినిమా కాగా.. మరోకటి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న వార్ 2. ఈ రెండు సినిమాలు ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. విడుదలకు ఇంకా మూడు రోజులే ఉండడంతో భారీ ఎత్తున్న ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఒకవైపు కూలీ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించనుండటం.. నాగర్జున, ఆమీర్ ఖాన్, ఉపేంద్ర, వంటి అగ్ర తారలు నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే వార్ 2 సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించటం.. ఎన్టీఆర్ కూడా ఈ ఫ్రాంచైజీలో భాగం కావడంతో అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ వీకెండ్ ఈ రెండు చిత్రాలే కాకుండా ఓటీటీలో కూడా పలు సినిమాలు సందడి చేయబోతున్నాయి.






## బ్రహ్మానందంతో రామ్ చరణ్ దంపతులు

లెజెండ్ కమెడియన్ బ్రహ్మానందంకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సడన్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఆదివారం రామ్ చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి బ్రహ్మానందం ఇంటిని సందర్శించి వారి కుటంబ సభ్యులతో కాసేపు కాలక్షేపం చేశారు. అయితే బ్రహ్మానందం చిన్న కుమారుడు సిద్ధార్థ్‌కు ఇటీవలే బిడ్డ జన్మించడంతో హాస్య బ్రహ్మ మరోమారు తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ దంపతులు ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మానందం ఇంటికి లంచ్‌కి వెళ్లి వారి ప్యామిలీతో సరదాగా గడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. బ్రహ్మానందం కుటంబానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.